
# అడల్ట్స్ ఓన్లీ కథ



# వాసంత సమీరం

హరి రితి హరి రితి జపతి
సకామం
విరహ విహిత
మరణేన
నికామం
రాధికా
కృష్ణా! తవ
విరహే కేశవా!



సి.డి. ప్లేయర్‌లోనుంచి జయదేవుని అష్టపదిని తన్మయత్వంతో వింటున్న సమీర ఫోన్ మ్రోగిన శబ్దానికి ఉలిక్కిపడి రిసీవర్‌ను చెవి కానించుకుని ''హలో'' అంది.

''సమీ నేను..వసంత్‌ని''

''మీరా..చెప్పండి''

ఆఫీసుకెళ్లాక మళ్లీ ఏ రాత్రో ఇంటికి వచ్చే భర్త, మధ్యలో తనకోసం కనీసం ఫోన్ కూడా చెయ్యని ఆయన ఆఫీసుకెళ్లిన రెండు గంటలలోపే ఫోన్ చెయ్యడం ఆమెకాశ్చర్యమనిపించింది.

''సమీ..అర్జెంటుగా బెంగుళూర్ వెళ్లాలి. సిస్టమ్ ఎనలిస్ట్‌ల కాన్ఫరెన్స్ అక్కడ జరుగుతోంది. దానికి వెళ్లవలసిన వ్యక్తి సడెన్‌గా డ్రాప్ అవడంతో నేను వెళ్లవలసి వస్తోంది. మరో రెండు గంటల్లో ఫ్లైట్. నువ్వు ఓ రెండు జతల బట్టలు బ్రీఫ్‌కేసులో సర్దేసి ఆటోలో ఎయిర్‌పోర్టుకి రావాలి. నేను కారులో నేరుగా ఎయిర్‌పోర్టుకి వచ్చేస్తాను. సారీ సమీ..అనుకోకుండా వెళ్లాల్సిన ప్రయాణం. నీకు శ్రమ ఇస్తున్నాను. ఎయిర్‌పోర్టులో కలుద్దాం..బై'' చెప్పేసి ఫోన్ పెట్టేశాడు.

అసలు తను ఊహించుకున్న జీవితమేమిటి? ఇప్పుడు జరుగుతోన్నదేంటి? పెళ్లికి ముందు తనెలా వుండేది? ఎంతో చలాకీగా, హుషారుగా, నవ్వుతూ తుళ్లుతూ ఉరికే జలపాతంలా ఉండేది.

వసంత్‌తో పరిచయమే గమ్మత్తుగా జనిగింది. అతనూ తనలా భావుకుడే. సాహిత్యం అంటే కాస్తో కూస్తో అభిరుచి గలవాడే. కానీ పరిస్థితులు అతణ్ణి ఇలా తయారుచేశాయని అంటాడు.

అప్పటి తమ పరిచయం, తమ వివాహం, వివాహమైన తొలిదినాల్లో తాము గడిపిన క్షణాలు అన్నీ ఆమె కళ్ల ముందు మెదిలాయి.

గోదావరి ఎక్స్‌ప్రెస్.. సెకండ్..ఎ.సి. కంపార్టుమెంట్..తను ఫ్రెండ్ వివాహానికి ఎటెండ్ కావటానికి బయలుదేరింది. అప్పర్ బెర్త్. అప్పటికే క్రింద బెర్త్‌లో ఒకతను సెటిలైపోయి రీడర్స్ డైజెస్ట్ చదువుకుంటున్నాడు చిప్స్ తింటూ.

అప్పర్ బెర్త్‌లోకి అతణ్ని వెళ్లమని రిక్వెస్టు చేసి అతని లోయర్ బర్త్‌ను తనకివ్వమని అడుగుదామనుకుంది. కానీ అంతలోనే మొహమాటం అడ్డొచ్చి ఆ ప్రయత్నం మానుకుని ఆలోచిస్తూండగానే అతనొకసారి తన వైపు చూసి..మళ్లీ పుస్తకంలో తల దూర్చేశాడు.

ప్రస్తుతానికి ఎదురుగా ఉన్న లోయర్ బెర్త్ ఖాళీగానే వుంది కదా, అంతగా అయితే వాళ్ళు వచ్చాక చూద్దాంలే అనుకుని ఎదురుగా వున్న లోయర్ బెర్త్‌లో తను సెటిలైంది.

రైల్వేవాళ్లు ఎరేంజ్ చేసిన బెడ్‌రోల్‌ను విప్పి బెడ్డింగ్ పరుచుకుని తనూ సెటిలైంది. చేతుల్లోకి వారపత్రికను తీసుకుని..పరిసర ప్రాంతాలను పూర్తిగా మరిచి అందులో లీనమైపోయింది.

''ఎక్స్‌క్యూజ్‌మీ'' అని వినిపించడంతో ఉలిక్కిపడింది.

ఎదురుగా ఉన్నతను పిలుస్తున్నాడు. ఏమిటన్నట్లు చూసింది తను.

''ఇఫ్ యూ డోన్ట్ మైండ్..మీరు చదివేశాక ఒకసారి ఆ పుస్తకం ఇస్తారా''

''అలాగే'' అంటూ వెంటనే తన పుస్తకాన్ని అతనికందించింది అతనిచ్చిన రీడర్స్ డైజెస్టు అందుకుంటూ.

దాదాపు అరగంట తర్వాత అతను ఆ పుస్తకంలోని ఒక కథను

**జి. రంగబాబు**

చూపిస్తూ ''ఈ మగమహారాజు కథ చదివారా మేడం?'' అని అడిగాడు.

''ఊఁ'' అంది తను.

''ఈ కథ రాసిన రచయిత్రి పక్కా ఫెమినిస్టులా వుంది. మగవాళ్లను తప్పుపట్టిందే తప్ప ఆడవాళ్లు కూడా అందుకు బాధ్యులౌతారని తెలియదా? ఎక్కడో కొంతమంది మగాళ్లు అలా వుంటారని మొత్తం అందరు మగాళ్లూ అంతే అన్నట్లు జనరలైజ్ చెయ్యడం బాగోలేదు. ఆమె కూడా ఒక మగాడికి భార్య అయివుంటుంది కదా! అయినా ఈమధ్య పని కట్టుకుని మరీ తిడుతున్నారు మగవారిని.. ఇంతకూ ఈ కథపై మీ అభిప్రాయమేంటి?''

''నాకేం తప్పనిపించలేదు. ఆ పరిస్థితిలో ఆమెకు అంతకన్న మార్గం తోచలేదు. అందుకని ఆ నిర్ణయం తీసుకుంది. అంత మాత్రం చేత అందరు మగాళ్లను తిట్టినట్టనే అర్థం రాలేదు. మీరే అపోహపడి భుజాలు తడుముకుంటున్నారు'' అంది తను.

అతనింకేం మాట్లాడలేదు. పుస్తకం ఇచ్చేసి తన వివరాలు కనుక్కుని అతని వివరాలు చెప్పాడు. అలా పరిచయం జరిగింది. ఇంతలో ఏదో స్టేషన్ వస్తే- అతను దిగి రెండు నిముషాల్లో మళ్లీ వచ్చేశాడు. అతని చేతిలో ఆపిల్స్, వాటర్ బాటిల్.



రంగులు మారటం తను గ్రహించింది. దివ్యకు బై చెప్పి తనూ, అతనూ మళ్లీ కంపార్టుమెంటులోకి ప్రవేశించడం జరిగింది.

''అయితే ఈ కథ రాసిన సమీర మీరా? మీరు రచయిత్రా?'' అడిగాడు అతను. చిరునవ్వునే సమాధానంగా విసిరింది తను.

దాన్ని చిరుకోపంగా భావించాడో ఏమో మరి. ''సారీ అండీ! రాసింది మీరే అని తెలీక ఏదేదో అనేశాను. రియల్లీ అయామ్ వెరీ వెరీ సారీ!'' అన్నాడు.

''దానిదేముందిలెండి. మీ అభిప్రాయం మీరు చెప్పారు. తప్పేముంది? మా ఆడవాళ్లు పనిలేకే రాస్తుంటాం. ఆ పనికిరాని రాతల్ని పుస్తకం కొనుక్కోకుండా ఎరువడిగి చదివి తిడుతుంటారు. మీ విషయంలో ఎరువిచ్చిన వారినే తిట్టడం కాకతాళీయంగా జరిగింది''

''అరె, సారీ చెప్పా కదా మేడం. నాకూ కథలంటే ఆసక్తే.. అందుకే అడిగి మరీ చదివా. అయినా మాలాంటి పాఠకులు మీకు దొరకొద్దూ''

''ఆ..మరేం..పుస్తకం ఎరువిచ్చి మరీ తిట్టించుకోవడాన్కి..''

''అబ్బా..మాటి మాటికీ మీరలా అంటూ వుంటే నాకే ఏదోలా

## నాకన్నీ తెలుసు

సినిమాల్లోకొచ్చాక తమకన్నీ తెలుసని బిల్డప్ ఇస్తుంటారు తారలు. గ్లామర్ ఒకటి ఉంటే చాలు ఈ రంగంలో రాణించొచ్చు అనుకుంటే అది పొరపాటని, మంచి పెర్ఫార్మెన్స్ ఉన్న నటికి ఎప్పుడూ మంచి భవిష్యత్తు ఉంటుందని చెబుతోంది సెలీనాజైట్లీ. అవకాశాలు లేక తెగ ఇబ్బంది పడుతున్న సెలీనా ఇలా తలాతోకా లేనట్టుగా మాట్లాడేస్తోంది. అన్నట్టు ఈమె ఇప్పుడు జనం ముందుకి రావడానికి తెగ తాపత్రయపడుతోంది. ఈమెతో సినిమాలు తీయడానికి ఎంత మంది నిర్మాతలు సిద్ధంగా ఉన్నారో? చూద్దాం. ఈమె పెర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందో?

తనకో ఆపిల్ ఆఫర్ చేసి వాటర్ బాటిల్ కూడా ఇచ్చాడు. తను తీసుకోక తప్పింది కాదు.

రాజమండ్రి వస్తోందనగా తను టెన్షన్ పడుతుండటం చూసి అడిగాడు- ''ఎవరైనా స్టేషన్‌కు వస్తున్నారా?'' అని.

''అవునండీ. మా ఫ్రెండ్ కలుస్తానంది'' అంది తను.

''అయితేసరే.. పదండి నేనూ వస్తాను'' అంటూ తనతో వచ్చి గేట్ దగ్గరే నిలబడి వెతుకుతుంటే ప్లాట్‌ఫాంపై దివ్య కనిపించింది.

''హాయ్'' అంటూ ఆమె తనను చుట్టేసింది. తను అతన్ని పరిచయం చేసింది దివ్యకు ఆమె ప్రశ్నార్థకంగా అతనివేపు చూస్తోంటే.

''అన్నట్లు సమీరా, నీ కథ 'మగమహారాజు' చదివానే బావుంది. చాలా బాగా రాశావు. మగాళ్లందరికీ నిజంగా గుణపాఠం అవుతుంది. దాని మీద అభిప్రాయం కూడా వెంటనే రాసి పంపించేశానోయ్'' అంది.

దాని మాటలు వింటున్న అతని మొహంలో

వుంది. అలా అన్నందుకు చెంపలేసుకుంటున్నాను. సరేనా?''

''అబ్బే.. అంతంత మాటలెందుకులెండి''

''అయితే కోపం పోయినట్లేనా? ఇకనుండీ మనం స్నేహితులం'' అన్నాడు. సరేనంది తను.

అలా పరిచయమైన తాము ఒకరి అడ్రస్ మరొకరు తీసుకుని అప్పుడప్పుడూ ఫోన్స్ చేసుకుంటూ పరిచయాన్ని మరింత పెంచుకుని ప్రణయంగా మారి పరిణయానికి దారి తీసింది. ఇరు

వైపు పెద్దల నుండీ అభ్యంతరాంలేం లేవు. వివాహం జరిగిన కొద్ది రోజులకే తాము హైదరాబాద్ వచ్చే యాల్సి వచ్చింది వసంత్ ఉద్యోగరీత్యా.

వివాహం అయిన కొత్తల్లో చాలా సంతోషంగా ఉండేవారు తాము. బాగానే ఎంజాయ్ చేసేవాళ్లు. ఆఫీసుకు వెళ్లిన అరగంటలో ఫోను. గంటలో వచ్చేసి తనను ముద్దుల్లో ముంచెత్తేసి ఉక్కిరిబిక్కిరి చేసేవాడు. తమ మధ్య సంభాషణలు కూడా ఎంతో చతురతతో నడిచేవి.

ఆరోజు..

తను అద్దం ముందు నిలబడి తయారౌతోంది.

వెనుకనుండి మెల్లగా వొచ్చి..కళ్లు మూసి ''ఎవరో చెప్పుకో'' హస్కీవాయిస్‌తో అన్నాడు.

''ప్రకాష్..శ్రీకాంత్..కాదా..అయితే సుకుమార్ ఔనా?'' అంది తను అల్లరిగా.

''ఏయ్..నిన్ను'' అంటూ ముందుకొచ్చి ''ఎవరు వీళ్లంతా? నీ ఆరాధకులా? నీ అందానికి దాసులైన ప్రేమికులా?''

''పేర్లెన్ని వున్నా భగవంతుడొక్కడే అన్నట్లు..ఎన్ని పేర్లు పెట్టి పిలిచినా పలికేది ఈ మొద్దబ్బాయే'' అంటూ అతని ముక్కు పట్టుకుని ఊపింది.

''సమీ..ఈ చీరలో ఎంత అందంగా వున్నావో తెలుసా? అసలు నీ అందం ఎక్కడ మొదలైందో ఎక్కడ అంతమైందో కూడా తెలీదు. ఒళ్లంతా వయ్యారమే. మత్తుగా కనిపించే నీ కళ్లలో వుందో..తేనె పూత పూసినట్లుండే పెదాల్లో వుందో..లేక..''

''చాలు చాలు..ఆపండి నా అందం సంగతి నాకు తెలుసులేండి''

''ఏం తెలుసు? ఇంత పెద్ద రచయిత్రివేగానీ చాలా విషయాలు తెలియవులా వుంది నీకు. చలం అంటాడు కదా..''

''ఎవరా చలం? మీ స్నేహితుడా లేక ఎదురింటి హెడ్‌మాస్టారా?'' అంది తను ఉడికిస్తూ.

''అందుకే నీకేం తెలియదు అంది. గుడిపాటి వెంకటచలంగారని..స్త్రీవాది..అభ్యుదయ రచయిత''

''ఓహో ఆయనా? ఆయన తెలియకేం..అసలు సిసలైన ఫెమినిస్టు ఆయన..ఇంతకీ ఏమన్నాడేంటి?''

''స్త్రీకి శరీరం వుంది. దానికి వ్యాయామం ఇవ్వాలి. స్త్రీకి మెదడు వుంది. దానికి జ్ఞానం ఇవ్వాలి. స్త్రీకి హృదయముంది, దానికి అనుభవం ఇవ్వాలి'' అంటాడు.

''అంత లేటు వయసులోనే ఆయనంతటి గొప్ప భావాల్ని చెప్పినప్పుడు ఇంత చిన్న వాళ్లం, వయసులో ఉన్న వాళ్లం మనం వాటిని పాటించొద్దూ'' అంటూ అమాంతంగా ఎత్తుకుని మంచంపై సుతారంగా శయనింపజేసి

ప్రక్కనచేరి చక్కిలి గింతలు పెడుతూ..

అతడి బాహువుల్లోకి తీసుకుని..ముద్దులతో ముంచెత్తి..

అతనికనువుగా మలచుకుంటూ..

శరీరంలోని అన్ని అవయవాలనూ వీణ మీటినట్లు మీటి రాగాలు పలికించి

తన సంపదను కొల్లగొడుతుంటే ఆనందంగా అతనికి సహకరించి గాలిని తమ మధ్యకు చొరబడనీయకుండా..

ఆ క్షణం కాలం ఆగిపోయేలా...

కొన్ని నెలలకే మంచి కంపెనీలో ఆఫర్ వచ్చేసరికి పనిచేస్తున్న కంపెనీకి రిజైన్ చేసి కొత్త కంపెనీలో జాయినయ్యాడు వసంత్. అప్పటికే చాలా పేరున్న సంస్థ. పని భారం ఎక్కువ. ఉదయం వెళితే రాత్రే. అక్కడే లంచ్. రాత్రి ఏ పది దాటాకో రావడం. తీరా వచ్చాక కనీసం 'ఎలా వున్నావ్..ఎలా గడిపావ్' అని అడగడం కూడా లేదు. టేబిల్‌పై రెడీగా వున్న భోజనం చేసెయ్యడం..కంపెనీ వర్కు కాసేపు చూసుకోవడం..తనను ప్రేమగా దగ్గరకు తీసుకున్న క్షణాలు కరువైపోయాయి. అనురాగంతో మాట్లాడే మాటలు మృగ్యమైపోయాయి.

రాత్రిళ్లు యాంత్రికంగా గడిచేవి. సంవత్సరం తిరిగేసరికి వసంత్‌కి ప్రమోషన్ కూడా వచ్చింది. క్యాంపులు వెళ్లాల్సిన పరిస్థితి. వారం రోజులు..ఒకోసారి పదేసి రోజులు..ఈ రకమైన పని ఒత్తిడితో తనను పూర్తిగా పట్టించుకోవడం మానేసాడు.

ఎన్నో ఊహలతో, కోరికలతో ప్రారంభమైన జీవితం మొదట సాఫీగానే సాగి ఒక్కసారిగా యాంత్రికమైపోయింది. ఎంతో అసంతృప్తి చోటు చేసుకుంది.

ఒకరోజు ''ఏమిటి వసంత్ ఇది? ఎంత ఉద్యోగమైనా భార్యను కూడా పట్టించుకోలేనంత బిజీనా? ఎంతసేపూ నీ పని..నీ గొడవ..నీ కంపెనీ ధ్యాసే తప్ప నా సంగతేమైనా పట్టించుకుంటున్నావా? నేనేమన్నా నిన్ను అడగరానిదేమయినా అడిగానా, కోరరాని కోరికలేమైనా కోరానా? ఇంటిపట్టున ఉండి నేను ఒక మనిషినేనని గుర్తించి నాకోసం కూడా కొంత సమయం స్పేర్ చెయ్యమంటున్నాను..అంతేగా'' అంది.

దానికతను తేలిగ్గా నవ్వేసి- ''అదేమిటోయ్ అలా అంటావు..ఇదంతా ఎవరి కోసం? నీ కోసం నా కోసం. అంటే మన కోసం. జీవితాన్ని అనుభవించాలంటే మనక్కావలసిన విధంగా మలుచుకోవాలంటే డబ్బు చాలా అవసరమని ఈమధ్యనే గ్రహించాను. అందుకేగా కంపెనీ మారాను. మన జీవితంలో కెరీర్ కూడా ఇంపార్టెంట్ కదా! అందుకే అంటారు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోమని. అందుకని ఓపిక, అవకాశం ఉన్నప్పుడే సంపాదించుకోమంటాడు ఈ వసంత్!'' అనేసి వెళ్లిపోయాడు.

అతడు దీన్ని సీరియస్‌గా తీసుకోకపోయేసరికి చాలా బాధేసింది. అంతవరకూ పడుతున్న బాధ రెట్టింపయినట్లయింది. తానెంత ఒంటరితనం అనుభవిస్తోందో అతనర్థం చేసుకోలేదు. చేసుకుని ఉంటే అలా తేలిగ్గా తీసి పారేసేవాడు కాదు.

నెలలు గడుస్తున్నా అతని బిజీ తగ్గలేదు. మరింత పెరిగింది ఇదిగో ఎయిర్ పోర్టుకి లగేజ్ మోసుకెళ్లేంతగా.

ఎయిర్‌పోర్ట్‌లో అతనికి లగేజ్ ఇచ్చేసి వచ్చి సోఫాలో నీరసంగా కూలబడ్డ సమీర కాసేపటికి తేరుకుని ఫ్రిజ్‌లో నుండి కూల్‌డ్రింక్ తీసుకుని త్రాగుతూ కేలండర్ వేపు చూసి ఉలిక్కిపడింది. వెంటనే మళ్లీ తయారై మార్కెట్‌కు బయలుదేరింది కార్లో. 'ఫ్లవర్స్ ఫర్ యూ' అని రాసివున్న షాపులోకి నడిచింది.


★ ★ ★

కాలింగ్ బెల్ మోత విని వెళ్లి తలుపు తీశాడు వసంత్. వచ్చింది ఎవరా అని చూసేంతలో జేబులోని సెల్ మోగింది. వెంటనే సెల్ తీసి నంబరు చూశాడు. సమీర దగ్గర్నుండి. ''హాయ్ సమీ..ఏంటి విషయం? పొద్దున్నే?''

''విష్ యూ మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ద డే వసంత్..అండ్ బెస్ట్ విషెస్ ఆన్ ద అకేషన్ ఆఫ్ యువర్ బర్త్‌డే..ప్లీజ్ యాక్సెప్ట్ ది బొకే ఏజ్ ఎ టోకెన్ ఆఫ్ మై లవ్ అండ్ అఫెక్షన్'' అని ఆగింది.

''సర్..విష్ యూ హాపీ బర్త్‌డే..ప్లీజ్ టేకిట్ సర్..ఇటీజ్ ఫ్రమ్ యువర్ వండర్‌ఫుల్ వైఫ్'' అని ఆ బొకేను, దానితోపాటు ఓ గిఫ్ట్ పాకెట్‌ను అందించి వెళ్లిపోయాడు.

''థాంక్స్ సమీ..రియల్లీ అయామ్ వెరీ హాపీ..నాకే గుర్తులేదు సుమా! నా బర్త్‌డేను ఇంత అందంగా గుర్తు చేసినందుకు నీకేం కావాలో చెప్పు. తీసుకొస్తాను



ప్రామిస్'' అన్నాడు.

''పాకెట్ విప్పి చూడండి. నాకేం కావాలో తెలుస్తుంది'' అనేసి ఫోన్ కట్ చేసింది.

వసంత్ భుజాలెగరేసి పాకెట్ విప్పి చూశాడు. అందులో అతడికిష్టమైన బ్రాండ్ స్కాచ్ బాటిల్.. మరో ఉత్తరం.

గబ గబా ఉత్తరం చించి చదవసాగాడు. అందంగా నల్లటి ఇంకుతో ఎల్లోరంగు కాయితాలపై రాయబడిన ఆ ఉత్తరంలోని అక్షరాల వెంట అతడి చూపు పరుగులు తీసింది.

వసంత్..

'మైడియర్ వసంత్' అని కాక ఇలా పొడిగా పిలుస్తున్నందుకు నువ్వు మరోలా భావించకు. నువ్వెప్పటికీ నా డియరెస్ట్ వసంత్‌వే. అయితే మన మధ్య ఆ డియర్‌నెస్ ఎక్కడికిపోతోందో నాకు రోజు రోజుకీ అర్థం కాకుండా పోతున్న అతి పెద్ద సమస్య.

అందుకే నీ పుట్టిన రోజున నీకు శుభాకాంక్షలు తెల్పుతూ నా మనసు నీ ముందు పరచి నీకు నీకిష్టమైన కానుకను సమర్పించుకోవాలని నా కోరిక. కానుక అందిందిగా. ఇక నా మనసులోకి రా!

వివాహమైన తొలిదినాల్లో మనం ఒకరికొకరం ఎంతగా తపించేవారమో నీకూ నాకే తెలుసు. నీ సమక్షంలో నన్ను నేను మరిచి ఎంతగా ఆనందం పొందానే నాకే తెలుసు. ఆ టైములో నాకిష్టమైన సాహిత్యాన్ని, రచనలను కూడా ప్రక్కకు పెట్టేశాను.

అయితే ఈమధ్య నాకు మళ్లీ అవే నేస్తాలయి నన్ను ఓదార్చుతున్నాయి.

కారణం నీ ఎడబాటు. నీ విరహం.. నీ సంపాదన. అంతంత మాత్రం ఉన్న రోజుల్లోనే మనం ఏమాత్రం అసంతృప్తిని దరికి జేరనీయకుండా గడిపాం. ఆరోజులు మరువలేనివి. వివాహమనేది స్త్రీ పురుషుల మధ్య ఒక పవిత్ర బంధం. వారి శారీరక, మానసిక, సామాజిక అవసరాలు బాధ్యతలు తీర్చేదానికి సమాజం ఆ దంపతులిద్దరికీ ఇచ్చే ఓ లైసెన్సు లాంటిది పెళ్లి! కేవలం లైంగికానందం కోసమే కాదు.

ఎన్నో రాత్రులు మీరు నా దగ్గరకు వచ్చి నన్ను ఆప్యాయంగా గుండెలకు హత్తుకుని 'సమీ.. నిన్ను నిర్లక్ష్యం చేస్తున్నందుకు నన్ను మన్నించు' అని అంటారని, కమ్మటి ఊసులు చెప్పి నన్ను సేద తీరుస్తారని, ఒంటరితనంతో రగిలిపోతున్న నాకు, నా మనసుకు జీవితకాలానికి సరిపోయే అనుభవాలు నా సొంతం చేస్తారని ఆశించాను. ఈరోజు వరకూ నా ఆశ ఫలించలేదు. కారణం ఇంకా ఈ క్షణం వరకూ మీరూ మీ ఫైళ్లూ మీ కంప్యూటరూ మీ లెక్కలూ తప్పితే నా గురించి ఆలోచించలేదన్న మాట.

మీరు నన్ను ప్రేమిస్తూ ఉండొచ్చు మనసులో. దాన్ని సరైన సమయంలో, సరైన రీతిలో వ్యక్తం చెయ్యనందువల్ల జరిగే నష్టం ఎంతో తెలుసా? రెండు జీవితాలు.

మనం ఎక్కువగా అనుకరించే అమెరికాలంటి దేశాల్లో ఆడామగా ఎక్కడ పడితే అక్కడ ముద్దుల ద్వారా వారి ప్రేమను వ్యక్తం చేసుకుంటారట. కొంచెం కష్టమే అయినా మన దేశంలో భార్యాభర్తలు కనీసం ఇంటి నాలుగు గోడల మధ్యనైనా సమయం, సందర్భంగా చూడకుండా ఇలా ఉండ గలిగితే వైవాహిక జీవితం ఎప్పుడూ తాజాగా ఉంటుంది.

భర్త అంటే గొప్ప కంపానియన్‌లా వుండాలి. డబ్బే కాకుండా జీవితానికి కాస్త కవిత్వం, వెన్నెల, భావుకత కూడా అవసరం అని గుర్తించాలి.

డాబా మీద కూర్చుని పండు వెన్నెల్లో, కాలిక్యులేటర్‌తో ఆఫీసు ఫైళ్ళు ముందేసుకుని లెక్కలు చూసుకోవడం ఎంత అర్థరహితమో ముద్దులూ, మురిపాలూ లేని పడక గది జీవితమూ అంతే అర్థరహితం.

పడ్డగదిలో శరీరానికి ఏమవుతుందో మనసుకి తెలియక, మనసుకేమవుతుందో శరీరానికి తెలియకపోవడం యాంత్రిక జీవితానికి పరాకాష్ఠ. ఎట్టి పరిస్థితిలోనూ శరీరానికీ, మనసుకూ ఉన్న లింకు తెగిపోకూడదు.

ఒకరు మనసుతో మాట్లాడేది మరొకరు హృదయంతో వినాలి.

ఆ మనసు చెప్పే అల్లిబిల్లి ఊసులు హృదయాంతరాల్లో చెట్టాపట్టాలేసుకుని తిరగాలి. మళ్లీ మీలోని భావుకుడు నిద్రలేవాలి.

మంచి కవిత్వం చదివినప్పుడు ఆ అనుభూతి మీతో పంచుకోవాలనుంది. మంచి నవల చదివినప్పుడు దానిలోని వస్తువు, శిల్పం గురించి మీతో మాట్లాడాలనుంటుంది.

అవార్డులు, బహుమతులు, రివార్డులు, షీల్డుల కన్న మోహంతో ఆర్తిగా మిమ్మల్ని పెనవేసుకోవాలనుకోవడం నాకు నాకిష్టమైన అనుభవం.

ఎవ్వర్ లవింగ్ వైఫ్

- సమీర

ఉత్తరం చదివిన వసంత్ గుండె నుండి ఓ నిట్టూర్పు వెలువడింది. నిజంగానే తానెంత తప్పు చేస్తున్నాడో తెలిసివచ్చింది. సమీర ఎంతటి ఒంటరితనంతో బాధపడుతోందో అర్థమైంది. సంపాదన అనే ప్రవాహంలో కొట్టుకుపోతూ తను ఎన్నో ఆనందకరమైన క్షణాలను వృధా చేసుకుంటున్నాడో అవగతమైంది. నిజంగా సమీర అందమైంది, తెలివైంది, రచయిత్రీ, చురుకైందీ కాబట్టి ఆమె బాధను సున్నితంగా తెలియజేసింది.

వెంటనే వసంత్ ఒక నిర్ణయానికొచ్చి అమలు పర్చేశాడు కూడా. ఆ సాయంత్రమే సమీరకు స్పీడ్ పోస్టులో ఓ కవరు అందింది, వసంత్ నుండి. అందులో ఓ ఫ్లైట్ టికెట్, ఓ ఉత్తరం ఉన్నాయి. ఆ ఉత్తరంలో-

డియర్ సమీ...!

నా పుట్టిన రోజున నువ్వు నాకు పంపిన బొకే కన్నా, స్కాచ్ బాటిల్ కన్నా నువ్వు రాసిన ఉత్తరమే నాకు బాగా నచ్చింది. నువ్వు రచయిత్రివి కనుక అంత బాగా రాయగలిగావు. నీ అంత బాగా ఉత్తరం రాయలేననుకో. నేనేం కోల్పోతున్నానో.. నీకెంత దూరమైపోతున్నానో నువ్వు చెబితేగానీ తెలుసుకోలేని పరిస్థితిలో నేనున్నందుకు బాధపడుతున్నాను. నీ ధోరణిలో నువ్వు నన్ను మెత్తగా మందలించావు. ఇంక నేను మారకపోతే నేను మనుషుల జాబితా నుండి తప్పుకుని ఏ వింత జంతువుల జాబితాలోనో చేరిపోవాల్సిందే.

నా బాధ్యతను గుర్తుచేసినందుకు, ఒక రకమైన ప్రవాహంలో కొట్టుకుపోతున్న నన్ను ఒడ్డుకు చేర్చి ఒడిలోకి తీసుకొని లాలించినట్లుగా అనుభూతి కలిగింది.

థాంక్యూ సమీ.. థాంక్స్ ఎలాట్.

ఈ వారమంతా లీవు అప్లై చేసి హెడ్డాఫీసుకి పంపించాను. నీకు బెంగుళూరు రావడానికి ఫ్లైట్ టికెట్ పంపిస్తున్నాను. నువ్వు వస్తే ఈ వారం మనిష్టం. ఎప్పటికీ ఇక మనం మన కోసమే జీవిద్దాం. ప్రామిస్.

నీలాంటి అందమైన, ఆర్ద్రత కల్గిన భార్య దొరకడం నిజంగా నా అదృష్టం. ముద్దుల్ని పోస్టులో పంపుతున్నాను. నీ హృదయంతో ఎలా స్వీకరిస్తావో మరి.

నీ కోసం ఎయిర్‌పోర్టులో ఎదురు చూస్తూ..

నీ

వసంత్.

☆

